*గౌరవనీయులైన న్యాయమూర్తి శ్రీ ఎల్. నరసింహా రెడ్డి*

*మరియు*

*గౌరవనీయులైన న్యాయమూర్తి శ్రీ చల్లా కోదండరామ్*

**రిట్ అప్పీలు నెం.2085/2005**

**తీర్పు:(గౌరవనీయ న్యాయమూర్తి** *శ్రీ. ఎల్.నరసింహ రెడ్డి గారిచే వెలువరించబడెను )*

ఏకసభ్య ధర్మాసనము వారు రివ్యూడబ్ల్యు .పి.ఎం.పి.నెం.16732/2003లోని డబ్ల్యు.పి.నెం.29125/1998 కేసులో తేది .30-09-2005నాడు జారీ చేసిన ఉత్తర్వులకు వ్యతిరేకముగా ఈ రిట్ అప్పీలును దాఖలు చేసిరి.

ఈ కేసులోని వాస్తవావములు కొంత సంక్లిష్టత ఉంది .బాలికల ఉన్నత పాఠశాల వికారాబాద్, ఈ కేసులో ఐదవ ప్రతివాది . అట్టి పాఠశాల గ్రాంట్ -ఇన్-ఎయిడ్ గా అనుమతించబడినది.గ్రేడ్ II తెలుగు పండిట్ పదవి అనునది కూడా గ్రాంట్ -ఇన్-ఎయిడ్ గా ఒప్పుకోనిరి అట్టి పదవికి ఖాళీ ఏర్పడినది .అట్టి ఖాళీలు పదవిలోని నియామకము చేయుటకు సంబంధిత అధికారి తేది .02-05-1990నాడు ఆ సంస్థకు అనుమతి నిచ్చిరి .ఆ ప్రకారముగా అర్హతలు గల అభ్యర్ధులను పంపవలసినదిగా స్థానిక ఉపాధి కల్పనా కేంద్రముకు లేఖను పంపించుట మాత్రమే గాక , ఒక ప్రకటనను కూడా జారీ చేసిరి .అప్పీలుదారు ప్రకటనకు స్పందించి , దరఖాస్తును సమర్పించెను .సంబంధిత

నిబంధనల ప్రకారము ఏర్పరచబడి , ఎంపిక కాబడిన అధికార కమిటీ , అప్పీలుదారుని ఎన్నుకొని అతనికి తేది.27-06-1990నాడు ఉద్యోగ నియామక ఉత్తర్వులు జారీ చేసిరి కాగా, అప్పీలుదారుడు విధులలో చేరెను.

తేది.26-08-1990 నాడు, ఐదవ ప్రతివాది , 3 మరియు 4వ ప్రతివాదులకు , అట్టి నియామకమును అనుమతించవల్సినదిగా సూచనలు సమర్పించిరి . కాగా, అప్పీలుదారుని పేరును ఎంప్లాయ్ మెంట్ ఎక్స్చేంజ్ పంపలేదన్న కారణముతో తేది . 15-04-1991 నాడు మూడవ ప్రతివాది అట్టి ప్రతిపాదనను త్రోసిపుచ్చెను.

అప్పీలుదారుడు, మరో ఇద్దరు ఉపాధ్యాయులతో కలసి డబ్ల్యు .పి.సంఖ్య.6662/1991 దాఖలు చేస్తూ , అప్పీలుదారుల ఉద్యోగములను క్రమబద్ధీకరించవలసినదిగా , ప్రతివాదులను ఆదేశించమని ప్రార్ధించిరి . తేది.22-09-1994 నాడు ఆ రిట్ పిటిషన్ పరిష్కరించబడినది. దానిలో అప్పీలుదారుని మరియు ఇద్దరు అభ్యర్థుల కేసులను , చట్టరీత్యా, పరిశీలించి చూడవలెనని పతివాదులను ఆదేశించిరి. కాగా, అట్టి ఆదేశమును అనుసరించి, మొదటి ప్రతివాది తేది .14-08-1997 నాడు ప్రభుత్వ ఉత్తర్వు ఆర్.టి.నెం. 1226ను జారీ చెసెను. దానిలో అప్పీలుదారుని ఎంప్లాయ్ మెంట్ ఎక్స్చేంజ్ పంపలేదన్న కారణముతో, అతని నియామకమును సమ్మతించుటకు నిరాకరించెను .ఉద్యోగములో గల రిజర్వేషన్ నిబంధనను కూడా అనుసరించలేదని మరియొక పరిశీలనను చూపిరి.దానిని సవాలు చేస్తూ అప్పీలుదారుడు డబ్ల్యు .పి.సంఖ్య. 29125/1998 ను

దాఖలు చెసెను .అట్టి రిట్ పిటిషను తేది .30-06-1999 నాడు ఆమోదించబడినది . ఉద్యోగమునిచ్చు యజమానికి ,ఉద్యోగ వినిమయ సంస్థ ద్వారా వచ్చుట మాత్రమే మూలాధారము కాదని , తీర్మానిస్తూ, ఈ సందర్భంలో ఎక్సైజ్ సూపరింటెండెంట్ వర్సెస్ కె.బి.ఎన్. విశ్వేశ్వరరావు1 కేసులో సుప్రీం కోర్టు వారిచ్చిన తీర్పును పరిగణలోనికి తీసుకొనిరి.ఆ ప్రకారము ఏక సభ్య ధర్మాసనము వారు . రిట్ పిటిషన్ లో జారీ చేసిన తీర్పును అమలు చేస్తూ , అప్పీలు దారునకు ఉద్యోగపరమైన అన్ని ప్రయోజనములను మంజూరు చేసిరి. [1]

సంస్థవారు అప్పీలుదారుని నియామకమును క్రమబద్ధీకరించుటకై అనుమతిని కోరినప్పుడు దానిని తేది .15-04-1991నాడు త్రోసిపుచ్చిరన్న వాస్తవమును , అప్పీలుదారుడు దాచి పెట్టినాడని రివ్యూ పిటిషన్ దాఖలు చేసిరి . అంతేకాక కె .సి.హై స్కూల్, గుంటూరు వర్సెస్ , గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ 2 కేసులో, ద్విసభ్య ధర్మాసనము వారి తీర్పును పరిగణలోనికి తీసుకోలేదనిరి .రివ్యూ పిటిషనను ఆమోదించబడి, రిట్ పిటిషనులో ఇచ్చిన ఉత్తర్వులు కొట్టి వేయబడినవి . మరియు రిట్ పిటిషన్ **పూర్వ స్థితికి తేబడినది.** [2]

అప్పీలుదారు తరుపు న్యాయవాది , శ్రీ.వి.జగపతి , మరియు ప్రతివాదుల తరుపున పాఠశాల విద్య కొరకు , ప్రభుత్వ న్యాయవాది యొక్కయు వాదనలు విన్నాము.

[1]1996 (6) SCALE 676
[2]1997 (6) ALD 331 (DB)

న్యాయస్థానము తన యొక్క ఉత్తర్వును ఎంతో పరిమిత భూమికలపై పున :విమర్శ చేయవచ్చుననియు, కేసులోని ఒకే విధమైన వాస్తవములతో న్యాయస్థానము భిన్నాభిప్రాయమునకు వచ్చుట సాధ్యమన్నదిదీనిని అప్పీల్ రూపంగా పరిగణించలేము . రివ్యూను ఒక అప్పీలుగా చూడకూడదు . రివ్యూ (పున:విమర్శ) కొరకు కేసును దాఖలు చేసిననూ, దాని చివరి ఫలితము ఉత్తర్వును వెనుకకు త్రిప్పివేయుట లేక సవరించుట మాత్రమే అగును కానీ , రివ్యూ క్రింది ఉత్తర్వు కొట్టివేయబడదు . క్రింది న్యాయస్థానము వారు జారీ చేసిన ఉత్తర్వును కొట్టివేయుటకు , అప్పీలేట్ అధారిటీ వారు , వారి విశేషాధికారము ఉపయోగించవలసినదే. ప్రస్తుత కేసులో, ఏక సభ్య ధర్మాసనము వారు , రివ్యూ పిటిషన్ను విని , రిట్ పిటిషన్ లో జారీ చేయబడిన ఉత్తర్వును పొరపాటుగా కొట్టివేసిరి.

అప్పీలుదారుడు తన ఉద్యోగ నియామకమును అనుమతించమని చేసిన మనవిని , తేది.15-04-1991 నాడు త్రోసి పుచ్చిరన్న వాస్తవమును దాచి పెట్టినాడన్న ముఖ్యకారణములతో రివ్యూ పిటిషన్ ఆమోదించబడెను .15-04-1991 నాటి ఉత్తర్వును అప్పీలు దారునకు తెలియపర్చినట్లుగా రికార్డులో ఏమీ పొందుపర్చలేదు . అట్టి ఉత్తర్వు విషయం, పూర్తిగా ఒక వైపు సంస్థ , వేరొకవైపు ప్రభుత్వము మధ్య జరిగిన ఉత్తర ప్రత్యుత్తరములు. దాని మూలముగా ఈ కోర్టు నియామకము గూర్చి , నిర్ధిష్టకారణముల వలన అనుమతి ఇవ్వలేదని , డబ్ల్యు .పి.సంఖ్య.6662/1991 కేసులో గమనించిరి .రిట్

పిటిషనులో సంబంధిత విషయములన్ని పరిగణలోనికి తీసుకొని , అప్పీలుదారుని నివేదనలుపై ఉత్తర్వులు జారీ చేయాలనే ఆదేశములతో రిట్ పిటిషన్ పరిష్కరించబడినది.తేది.14-08-1997 నాడు ఒక వివరణాత్మకమైన ఉత్తర్వు జి.వో.ఆర్.టి.1226

ద్వారా జారీ చేయబడినది . ఒకసారి కేసులోని పూర్తి అంశములోతుగా పరిగణించి ఉత్తర్వు జారీ చేయబడిన పిమ్మట , మొదటి మరియు మూడవ ప్రతివాదులు తేది .15-04-1991 నాడు జారీ చేసిన ఉత్తర్వు గూర్చి అప్పీలు దారుడు ప్రతినిధ్యం వహించలేదని ఈ కోర్టులో ప్రస్తావించలేదు .. ఒకవేళ అప్పీలుదారుని పొరపాటు ఏమైనా ఉంటే , ప్రతివాదులు డబ్ల్యు .పి.సంఖ్య.6662/1991లో మాత్రమే కాక , డబ్ల్యు.పి.సంఖ్య.29125/1998లో కూడా వాదించవచ్చును.మూడవ ప్రతివాది యొక్క కార్యాలయములో గల ఉద్యోగి ఐదవ ప్రతివాదికి ఇబ్బంది కలిగించాలనే దురుదేశ్యము ఉన్నట్లు తోచుచున్నది ప్రత్యేకముగా అప్పీలుదారునికి ఇబ్బంది కలిగించాలని , పూర్తిబేధ భావముతో విచారణను అనుసరించుచున్నాడని విదితమైనది .ఈ విషయములో మొదటి , రెండవ, మూడవ ప్రతివాదుల చర్య తెలుగు ఉపాధ్యాయుని పట్ల అనుచిత వేధింపుగా మారినందున అట్టి చర్యను మేము తీక్షణముగా తప్పు పట్టుచున్నాము అందులన అప్పీలుదారుడు వాస్తవమునుదాచిపెట్లాడన్న ఏక సభ్య ధర్మాసనము వారి పరిశీలన పూర్తిగా ఎటువంటి ఆధారము లేకుండా ఉంది .ఏక సభ్య ధర్మాసనము వారు రివ్యూ పిటిషన్ ను ఆమోదించుటకు గల రెండవ కారణం ఏమనగా , వారు కె .సి. హైస్కూల్

కేసులో(2 సూప్రా) ఈ కోర్టు వారు జారీ చేసిన తీర్పును పరిగణించలేదు .ఆ విషయము గూర్చి ప్రతివాదులు విచారణ సమయములో ఏ దశలోనైననూ , ఏ మాత్రమే వాదించకుండా ఉండుట బట్టియు , అప్పీలుదారునకు ఉపశమనము మంజూరు చేయుటకు అడ్డుగా ఉన్నదని పేర్కొన్న సూత్రమును వారు గ్రహించనందున , దానిని, కారణముగా తీసికొని అప్పీలుదారునకు , రిట్ పిటిషనులో మంజూరు చేసిన ఉపశమనమును రద్దు చేయుటకు ఎలాంటి ఆధారము లేదు .

ఏమైనా అప్పీలుదారుని పేరును ఉద్యోగ వినిమయ సంస్థ వారు పంపలేదన్న ఒకే కారణముతో ప్రతివాదులు అప్పీలుదారుని ఉద్యోగ నియామకమునకు అనుమతిని ఇవ్వలేదు.ఉద్యోగ వినిమయ సంస్థకు లేఖ పంపుటతో పాటు సంస్థ వారు చట్టరీత్యా ప్రకటన కూడా జారీ చేసిరని , రికార్డులో గలదు . ఒకసారి ఉద్యోగ ప్రకటన జారీ చేసిన తర్వాత, ఉద్యోగ వినిమయ సంస్థ వారు పంపిన అభ్యర్థులకే అది పరిమితము కాదన్నది ప్రాథమిక సూత్రము ; మరియు ప్రత్యక్షమైన నిజము . ఎట్లైనను ఈ విషయములో, అట్టి వివాదములకు తావు లేకుండా కె .సి.హై స్కూల్ కేసులోని (2 సూప్రా) తీర్పు ద్వారా సర్వోన్నత న్యాయస్థానము స్వస్తి పలికినది .

ఆ ప్రకారము మేము రిట్ అప్పీలును ఆమోదించుచూ , అప్పీలు ద్వారా ఉత్తర్వులను కొట్టివేయుచున్నాము.అప్పీలుదారు నుండి ఏమియు స్వాధీన పర్చుకొనే హక్కు ప్రతివాదులకు లేదని ఆదేశించుచున్నాము . మరియు అప్పీలుదారుడు ఉపాధ్యాయునిగా కొనసాగుతూ, చట్టరీత్యా తనకు రావాల్సిన అన్ని ప్రయోజనములను పొందవలెను.

రిట్ అప్పీల్ లో దాఖలు చేసిన ఇతర పిటిషన్ లు పరిష్కరించబడతాయి.

_ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _

*ఎల్.నరసింహ రెడ్డి న్యాయమూర్తి*

_ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _

**చల్లా కోదండ రామ్ న్యాయమూర్తి**

తేదీ.08.08.2014